తదిగిన తకఝుణు | తదిగిన తకఝుణు
తరికిట తదరిన | తధీంధీంత ఆనందం
తలవని తలపుగ | యదలను కలుపగ
మొదలిక మొదలిక | మళ్ళీ గీత గోవిందం

ఇంకేం యికేం యికేం కావాలే | చాలే యిది చాలే
నీకై నువ్వే వచ్చి వాలావే | యికపై తిరనాళ్లే
గుండెల్లోన వేగం పెంచావే | గుమ్మం లోకి హోళీ తెచ్చావే
నువ్వు పక్కనుంటే ఇంతేనేమోనే
నాకొక్కోగంట ఒక్కో జన్మయ్ | మళ్ళీ పుట్టి ఛస్తున్నానే

ఇంకేం యికేం యికేం కావాలే | చాలే యిది చాలే
నీకై నువ్వే వచ్చి వాలావే | యికపై తిరనాళ్లే

తదిగిన | తకఝుణు | తదిగిన | తకఝుణు
తరికిట | తదరిన | తధీంధీంత ఆనందం
తలవని తలపుగ యదలను కలుపగ
మొదలిక మొదలిక మళ్ళీ గీత గోవిందం

ఊహలకు దొరకని సొగసా | ఊపిరిని వదలని గొలుసా
నీకు ముడి పడినది తెలుసా | మనసున ప్రతి కొస
నీ కనుల మెరుపుల వరస | రేపినది వయసున రభస
నా చిలిపి కలలకు బహుశా | యిది వెలుగుల దశ
నీ యెదుట నిలబడు చనువే వీసా | అందుకుని గగనపు కొనలే చూసా

ఇంకేం యికేం యికేం కావాలే | చాలే యిది చాలే
నీకై నువ్వే వచ్చి వాలావే | యికపై తిరనాళ్లే

మాయలకు కదలని మగువా | మాటలకు కరగని మధువా
పంతమును విడువని బిగువా | జరిగినదడగవా
నా కథని తెలుపుట సులువా | జాలిపడి నిమిషము వినవా
ఎందుకని గడికొక గొడవ | చెలిమిగ మెలగవా
నా పేరు తలచితే ఉబికే లావా | చల్లబడి నను నువు కరుణించేవా

ఇంకేం యికేం యికేం కావాలే | చాలే యిది చాలే
నీకై నువ్వే వచ్చి వాలావే | యికపై తిరనాళ్లే

గుండెల్లోన వేగం పెంచావే | గుమ్మం లోకి హోళీ తెచ్చావే
నువ్వు పక్కనుంటే ఇంతేనేమోనే
నాకొక్కోగంట ఒక్కో జన్మయి | మళ్ళీ పుట్టి ఛస్తున్నానే

ఇంకేం యికేం యికేం కావాలే | చాలే యిది చాలే
నీకై నువ్వే వచ్చి వాలావే | యికపై తిరనాళ్లే

తదిగిన | తకఝుణు | తదిగిన | తకఝుణు
తరికిట | తదరిన | తధీంధీంత ఆనందం
తలవని తలపుగ యదలను కలుపగ
మొదలిక మొదలిక మళ్ళీ గీత గోవిందం